www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 05 | ఫిబ్రవరి | 2026
పేజీలు : 7

## మహిళలు అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలి

- కలెక్టర్ అనుదీప్



2లో

# పాల్వంచకు పండుగొచ్చింది..









-ఎవరెన్ని కుట్రలు చేసినా కార్పోరేషన్ ఎన్నికలను అడ్డుకోలేరు
-సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించండి
-ఆరునూరైనా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరుతా
-కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో కూనంనేని

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** కొందరు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పాతికేళ్లుగా పాల్వంచలో స్థానిక ఎన్నికలు లేకుండా చేశారు. కార్పోరేషన్ చేసుకున్న తర్వాత కూడా ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తున్నారని. ఎవరి ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎన్నికలను ఆపడం ఎవరి తరం కాదు... ఈ ఎన్నికల వాతావరణంతో పాల్వంచకు పండుగొచ్చినట్లుగా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఆయన పాల్వంచ పరిధిలోని 35,39,42,46,47 డివిజన్లతో పాటు 02,08,09,41డివిజన్లలో విస్తృత ప్రచారం చేశారు. తొలూత 42వ డివిజన్‌లో టిడిపి అభ్యర్థి గుత్తా వెంకట కృష్ణారావు ఎన్నికల కార్యాలయం, 46,47 డివిజన్ల సిపిఐ అభ్యర్థులు గుర్రం వెంకటేశ్వర్లు, మహ్మద్ జిలానీ బేగంలతో కలిసి పాత పాల్వంచ సెంటర్‌లో ఎన్నికల కార్యాలయాన్ని కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టడంతో పాటు మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి స్వాగతం పలుకుతూ హారతులు ఇచ్చారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ ఎంతో కాలం తర్వాత పాల్వంచ ప్రజల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని, సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించేందుకు వచ్చిన ప్రజలను చూస్తుంటే సమ్మక్క సారలమ్మ జాతరను తలపిస్తోందన్నారు.

మిగతా 2లో..

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి

2లో

## వైరాలో గులాబీ జెండా ఎగరడం ఖాయం



-బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులను గెలిపించండి
-మాజీ మంత్రి పువ్వాడ అజయ్

2లో

## ఏదులాపురంలో సిపిఐ విస్తృత ప్రచారం

- సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరిన బాగం, దండి









**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిపిఐ అభ్యర్థులు ప్రజలతో మమేకమవుతూ పార్టీ చేసిన సర్వీస్, అభివృద్ధిని వివరిస్తూ ముందుకుసాగుతున్నారు. ప్రజల ఆదరణ, మహిళహారతులతో ఘన స్వాగతం అందుకుంటున్నారు. ఈ ప్రచారంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్‌రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ గడపగడకు తిరుగుతు అభ్యర్థుల గెలుపుకై ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎర్రజెండాల రెపరెపల సాక్షిగా సిపిఐ డివిజన్లు అరుణకాంతులీనుతున్నాయి. ఈ సందర్భంగా 28వ డివిజన్‌లో దండి రంగారావు, 24 నునావత్ పాండు రంగా, 23 చెరుకుపల్లి పవిత్ర, 19 సత్తి లక్ష్మి ప్రచారం ముమ్మరంగా సాగింది. ఈ ప్రచారం ఆద్యంతం ప్రజల దీవెనలు, ఎర్రజెండా ఖ్యాతిని ఇనుమడింపు చేస్తూ విశేష ఆదరణను పొందుతుంది. ఈ కార్యక్రమాలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజ్మీరా రామ్మూర్తి నాయక్, సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, బానోత్ రాంకోటి, వెంపటి సురేందర్, కార్పోరేటర్ క్లైమంట్, సిపిఐ మున్సిపాలిటీ నాయకులు, యువజన సంఘం సభ్యులు, మహిళసమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# పాల్వంచకు పండుగొచ్చింది..

(మొదటిపేజీ తరువాయి)

నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తున్నారని, కానీ కార్పోరేషన్ ఎన్నికలను అడ్డుకోవడం ఎవరితరం కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాటిచ్చిన ప్రకారం కొత్తగూడెం కార్పోరేషన్ తీసుకొచ్చానని, ఈ కార్పోరేషన్ ద్వారా ఈప్రాంత అభివృద్ధి శరవేగంగా సాగనుందన్నారు. ఎంఎల్ఏగా గెలిచిన నాటి నుండి ఇప్పటి వరకు కోట్లాది రూపాయల నిధులను తీసుకొచ్చి మౌళిక సదుపాయల కల్పనకు పూనుకున్నామని, మారుమూల ప్రాంతాల్లో సహా డ్రైనేజీలు, సిసి రోడ్లు వేస్తున్నట్లు చెప్పారు. దేశంలోనే అత్యున్నత విద్యాలయం ఎర్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, 800 మెగావాట్ల సామర్ధ్యం గల విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటుకు పూనుకున్నామని, తద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. అంతే కాకుండా రూ.500 కోట్లతో పాల్వంచ మీదుగా రెండు బైపాస్ రోడ్లు త్వరలో వేయబోతున్నట్లు చెప్పారు. కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థుల ఎన్నికల గుర్తు కంకి కొడవలి అని, అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వారి గెలుపుతోనే ఈ ప్రాంతాభివృద్ధి పరుగులు పెట్టనుందన్నారు. పేదలకు అండగా ఉండేది ఎర్రజెండాలనే అని చెప్పారు. ఈ ఎన్నికల్లో కొందరు డబ్బులు వెదజల్లి వ్యవస్థను చిన్నాభిన్నం చేసేందుకు చూస్తున్నారని, ప్రలోబాలకు గురిచేసిందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారని, దీనిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 45వ డివిజన్ ప్రచారంలో భాగంగా గొల్లగూడెంలోని ఆయిల్ మిల్లులో సమావేశాన్ని నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు మచ్చ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఈ డివిజన్లో సౌమ్యుడైన అభ్యర్థి గౌతమి కృష్ణ(శివారమకృష్ణ)ని పోటీకి పెట్టామని, ఈ డివిజన్ ప్రజలంతా ఆయనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రాంతాలు, కూలాలు, మతాల పేరుతో వైశమ్యాలు సృష్టించేందుకు కొందరు



కుట్రలు మొదలేసారని, వారి ఉచ్చులో పడకుండా సమస్యలపై సమగ్ర అవగాహన కలిగిన విద్యావంతుడు గౌతమి కృష్ణను గెలిపించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం 39వ వార్డు అభ్యర్థి మహ్మద్ అస్లామ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. తొలుత అంబేద్కర్ సెంటర్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాదంతో కలిసి డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం సబ్ స్టేష్ రోడ్, చాకలి బజార్, టీచర్స్ కాలనీ, గాంధీ నగర్ తదితర కాలనీల్లో ప్రచారా సాగించారు. పాల్వంచలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పసుపు,ఎర్రజెండాలు రెపరెపలాడాయి. వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు ఆయా డివిజన్ల అభ్యర్థుల గెలుపుకోసం కదలివచ్చారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమిల్లి సాయిబాబా, వీశంశెట్టి పూర్ణ చంద్రరావు, వైఎస్ గిరి, శనగారపు శ్రీనివాసరావు, వైవి వెంకట రామయ్య, పెద్ద





వెంకట రామయ్య, మన్యం వెంకన్న, అన్నారపు వెంకటేశ్వర్లు, గౌస్, రెహమాన్, ఖరీమ్, మస్తాన్, అల్లి వెంకటేశ్వర్లు, సర్వయ్య, ఆదినారాయణ, కోరే కృష్ణ, టిడిపి నాయకులు కాపా కృష్ణ మోహన్, కళ్యాణం లక్ష్మీ పతి, రత్నాకర్, నల్లమల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలి

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. సోమవారం ఎర్రుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురుగోతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం ముఖ్య లక్ష్యమని అన్నారు. త్వరలో పవర్ ప్లాంట్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల నాణ్యతతో ఎటువంటి లోపాలు లేకుండా నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన మహిళా సంఘాలకు కల్పించాలన్నారు. ప్రాజెక్టుపై ఉన్న భయాన్ని పొగొట్టి నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిష్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసాచారి, డిఆర్‌డిఓ కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డ్రిస్టిక్ట్ మేనేజర్ పి.అజయ్‌కుమార్, డిఆర్‌డిఓ ఎపిడి జయశ్రీ, ఎడిఎ విజయ చందర్, ఎఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, డిపిఎం శ్రీనివాస్, ఎపిఎం హరినాథ్, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు వి.జ్యోతి, రత్నకుమారి, రాధ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** రాష్ట్ర ప్రజలు పదేళ్ల రావణాసుర పాలనను అంతం చేసి, ప్రజా పరిపాలనను తెచ్చుకున్నారని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10,11,28,29,30 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు..గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదల ఇళ్ల కంటే దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చిందని, ఆరోపించారు. కీనసం హాస్టల్ విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని వారు నేడు కబుర్లు చెబుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.22వేల500వందల కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు వంటి వాటితో నేడు ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీనరి రాష్ట్రంలోనే రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకుంటానని అన్నారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ సమస్యలన్నీ తీరుస్తాను. తాగునీరు, రోడ్డు, డ్రైనేజీ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాను అని భరోసా ఇచ్చారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల ప్రజలు హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు.

## ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి : మంత్రి పొంగులేటి






**ప్రజాపక్షం/కల్లూరు:** మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఓటుతో ఆశీర్వదించాలని కల్లూరు మున్సిపాలిటీ ప్రజలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. అనేక సంక్షేమ పథకాలతో ప్రజల ముందుకు వచ్చిన ప్రభుత్వాన్ని ఓటు అనే ఆయుధంతో ఆశీర్వదించాలని కోరారు. కల్లూరును మున్సిపాలిటీ చేశాము కల్లూరికి కావాల్సిన అన్ని అభివృద్ధి పథకాలను కార్యాలయాలను అందిస్తున్నామని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని రాష్ట్రంలో అనేక రంగాలలో సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజలు ఆదరాభిమానాలను పొందుతుందని వివరించారు. కల్లూరు లోని మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఘనమైన స్వాగతం ర్యాలీ నిర్వహించి ఆశీర్వదించినందుకు ప్రజలందరికీ ధన్యవాదములు తెలిపారు. .మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ప్రజలను కోరారు. మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారు చేస్తానని పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తోపాటు పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్లూరు కార్యకర్తలు తో నాయకులతో ప్రజలతో అభిమానులతో సానుభూతిపరులతో జనసందోహంగా కల్లూరు పట్టణం కిక్కిరిసింది.

## వైరాలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థిని ప్రకటించి క్లారిటీతో పనిచేస్తున్నామని మిగతా పార్టీలు అంత ధైర్యం చేయలేకపోతున్నామని అన్నారు. ఓటర్లను కన్ఫ్యూజ్ చేయడానికి కొన్ని వార్డుల నందు చపాతి రోలర్ గుర్తులతో కన్ఫ్యూజ్ చేస్తున్నారని అలాంటి ఎత్తుగడలను తిప్పికొట్టాలని తెలిపారు. కాంగ్రెస్ 25 నెలల కాలంలో ప్రజలను మోసం చేసి 6 గ్యారంటీలను మంగళం పాడిందని, నాట్లకు నాట్లకు మధ్యలో రైతుబంధు వేసిన కెసిఆర్ ఇప్పుడు ఓట్లకు ఓట్లకు మధ్యలో రైతు భరోసా వేస్తున్న రేవంత్ అని కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల్లోకి తీసుకెళ్లి బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులను గెలుపునకు కృషి చేయాలని ఇంచార్జులను కోరారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి షేక్ పాషా, పల్లెపు రాము, మరికంటి శివ, గుగులోతు రాము తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, బానోతు మంజుల, లకావత్ గిరిబాబు, కృష్ణార్జున్‌రావు, విశ్వేశ్వరరావు, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షుడు సురేష్, సిపిఎం కార్యదర్శి వీరభద్రం, సిపిఎం జిల్లా నాయకులు బొంతు రాంబాబు, కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏలో సామాజిక న్యాయ దినోత్సవం

**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఐటిడిఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, డా. బిఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలకు ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్ పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా,ఉపాధి, సామాజిక, రాజకీయ రంగాల్లో సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో కీలకం అన్నారు. సామాజిక నాయ్యం సాధించేందుకు మహనీయులు చూపిన మార్గాన్ని ఎంచుకోవాలని తెలిపారు.అనంతరం సిబ్బంతితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## అనారోగ్యంతో కేటీపీఎస్ ఉద్యోగి మృతి

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండాకు చెందిన తేజావత్ బాస్ (57) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడు కు భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. మృతుడు పాల్వంచ కేటీపీఎస్ లో జేపీఏ, ఓడీఎస్ అండ్ టీ ఉద్యోగి గా పని చేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యం కు గురై బాధపడుతూ మృతి చెందాడు. మరో మూడేళ్ల లో పదవీ విరమణ పొందనున్నారు. గ్రామాభివృద్ధి లో కీలకపాత్ర పోషించేవారని స్థానికులు వాపోతున్నారు. ఆయన మృతి వార్త తెలుసుకుని వివిధ శాఖల అధికారులు, స్థానికులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి ని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారి లో సర్పంచ్ ధీరావత్ అశోక్ రాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘంఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, ట్రాన్స్ కో డీఈఈ ధీరావత్ కోటేశ్వరరావు, తేజావత్ రామదాసు తదితరులు ఉన్నారు.

# 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఈనెల 12న అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు పిలుపునిచ్చారు. బుధవారం గిరిప్రసాద్ భవన్‌లో సార్వత్రిక సమ్మెకు సంబంధించి గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శింగు నర్సింహారావు మాట్లాడుతూ నవంబర్ 21న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయడంతో పాటు సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకే లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. నాలుగు లేబర్ కోడ్‌లలో కార్మికుల సంక్షేమం గురించి ఎక్కడ లేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేసి పది గంటల పని విధానాన్ని లేబర్ కోడ్‌ల ద్వారా ప్రవేశ పెట్టినట్లు ఆయన తెలిపారు. ఆరేండ్ల క్రితం ఆమోదింపజేసిన లేబర్ కోడ్‌లను ఇప్పుడు అమలు చేయడానికి గల కారణాలు ఏమిటో కార్మికులు గ్రహించాలన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పేరుతో స్వదేశీ కంపెనీలన్నింటిని విదేశాలకు అమ్మె కుట్రలో భాగమే ఈ లేబర్ కోడ్‌లన్నారు. కనీస వేతనాల చట్టం 1948, వేతనాల చెల్లింపు చట్టం 1936, బోనస్ చెల్లింపుల చట్టం 1965, సమాన ప్రతిఫల చట్టం 1976 లాంటి చట్టాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. సమాన పనికి సమాన వేతనం, సమాన ప్రతిఫల చట్టం, కనీస వేతనాల చట్టం ఈ లేబర్ కోడ్‌లలో ఊసేలేదన్నారు. లేబర్ కోడ్‌లను తీసివేయడం, ఆరు వారాల ముందు సమ్మె నోటీసు ఇవ్వడం కార్మికుల హక్కులను కాలరాయడమేనన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు అమలైతే కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక లోకం అంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సీతామహలక్ష్మి , ఎండి జాకీరుద్దీన్, జిల్లా సహాయ కార్యదర్శి పేరబోయిన మోహన్‌రావు, జిల్లా సమితి సభ్యులు నకిరికంటి కృష్ణ, ముండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మగ్దూం ఆశయసాధనకు కృషి

**-మగ్దూం జయంతి సందర్భంగా సిపిఐ నివాళి**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రముఖ ఉర్దూ కవి మగ్దూం మోహినుద్దీన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మగ్దూం మోహినుద్దీన్ జయంతి సందర్భంగా బుధవారం గిరిప్రసాద్ భవన్‌లో ఆయన చిత్ర పటానికి బాగం హేమంతరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం మాట్లాడుతూ నిరంకుశ పాలన నుంచి విముక్తికై సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వీరుడు మగ్దూం మోహినుద్దీన్ అని బాగం గుర్తు చేశారు. ఆ పోరాట ఫలితంగానే నిజాం పాలన రద్దయిందన్నారు. వీరుల జీవితాలు నేటి తరానికి స్ఫూర్తి అన్నారు. మగ్దూం ఆశయ సాధన కోసం సిపిఐ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, శింగు నర్సింహారావు, సిహెచ్ సీతామహలక్ష్మి, తాటి వెంకటేశ్వర్లు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, గాదె లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/మధిర టౌన్ :** మధిర పట్టణంలోని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు మొండితోక సుధాకర్, చెరుకూరి నాగార్జున ఆధ్వర్యంలో నిస్సి హరిణి అనాధాశ్రమంలో జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాదాల రామారావు, 11వ డివిజన్ అధ్యక్షులు మోదుగు బాబురావు, 12వ డివిజన్ అధ్యక్షులు గద్దల విజయ్, కొమ్ము మస్తాన్, రెడపంగి ఏసు, గద్దల కిట్టు, పార్శపు రంజిత్, గద్దల తేజ, అకిల్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదో వార్డులో పోటీ నుంచి తప్పకుంటున్నాం..



**-బిఆర్ఎస్ కూటమి అభ్యర్థికే మద్దతు**

**ప్రజాపక్షం/వైరా :** వైరా మున్సిపల్ ఎన్నికల్లో ఐదవ వార్డులో పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి యర్రాబాబు తెలిపారు. ఐదవ వార్డులో బిఆర్ఎస్, సిపిఎం కూటమి అభ్యర్థి కట్టా స్వరూపరాణికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైరా పట్టణ సిపిఐ కార్యకర్తల సమావేశం బుధవారం సిపిఐ మండల కార్యదర్శి యమాల గోపాలరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో యర్రాబాబు మాట్లాడుతూ వైరా మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం కూటమితో సిపిఐకి ఎన్నికల అవగాహన కుదిరిందని ఈ అవగాహనలో భాగంగా 15వ వార్డులో సిపిఐ అభ్యర్థిగా నల్లమోతు శైలజ పోటీ చేస్తుందన్నారు. మిగిలిన 19 వార్డుల్లో బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఐదవ వార్డులో పోటీ చేస్తున్న మిట్టపల్లి రాఘవరావుకు సిపిఐతో సంబంధం లేదని ఆ వార్డులోని ఓటర్లు బిఆర్ఎస్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని యర్రాబాబు కోరారు. స్థానిక పరిస్థితులు పార్టీ జిల్లా సమితి ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సిపిఐ కార్యకర్తలు వైరా మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బాబు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి ముటకొండ, పట్టణ నాయకులు గారపాటి అశోక్, దొబ్బల కృష్ణ, రామకృష్ణ, తగరం గురుమూర్తి, ఎస్‌కె జాని తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన



**ప్రజాపక్షం/మధిర టౌన్ :** మధిర మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ రమేష్ మాట్లాడుతూ అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు, ఖర్చుల వివరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంబాబు, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిలుగుమాడు అభివృద్ధే నా లక్ష్యం





**ప్రజాపక్షం/ మధిర టౌన్ :** మధిర మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా జిలుగుమాడు 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దోర్నాల శిరీష, వెంకటరవి గెలుపు దిశగా అడుగులు వేస్తున్నారు. నేను రాజకీయాల్లోకి కేవలం సేవ చేయడానికి వచ్చాను మన వార్డులో సమస్యలపై మంచి అవగాహన కలిగి ఉన్నాను ప్రతి సమస్యపై మీ అందరి సహకారంతో పరిష్కారం చూపిస్తానని ప్రజలకు హామీ ఇస్తూ ప్రచారంలో దూసుకుపోతూ ప్రతిఒక ఓటర్‌ని అభ్యర్థిస్తూ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజాసేవకే నాజీవితం అంకితమని, వార్డులో ఏ సమస్య ఉన్న దాన్ని పరిష్కరిస్తానని అభివృద్ధి లక్ష్యంగా వ్యవహరిస్తానని తెలిపారు.

# జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న ఎస్‌బిఐటి విద్యార్థులు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భారత ప్రభుత్వ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 పోటీల్లో తమ కళాశాలకు చెందిన సిఎస్ఈ విద్యార్థి కె. శివకౌశిక్ పాల్గొన్నట్లు ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. జాతీయ స్థాయిలో తమ విద్యార్థి పాల్గొనడం తమ కళాశాలతో పాటు జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణమన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ 2047 నాటికి యువతను శక్తివంతులుగా చేసే ఆశయంతో నిర్వహించే వికసిత్ భారత్ @2047 కార్యక్రమంలో తమ కళాశాల భాగస్వామ్యం కావడం హర్షించదగ్గ విషయమని ఆమె తెలిపారు. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన మూడువేల మందిని జాతీయ స్థాయిలో ఐడియా ప్రదర్శించేందుకు ఆహ్వానించారని ఇందులో తమ విద్యార్థిని నిలవడం తమ కళాశాలకు గర్వకారణమని వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌కుమార్ మాట్లాడుతూ వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ పోటీలకు దేశ వ్యాప్తంగా 50 లక్షల ఐడియాలు సమర్పించారని వీరిలో మూడువేల మందిని మాత్రమే దేశ రాజధాని ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆహ్వానం అందిందన్నారు. భారత్ సాఫ్ట్ పవర్, కల్చరల్ డిప్లమసీ అండ్ గ్లోబల్ ఇన్ఫ్లుయెన్స్ అనే అంశానికి గాను తమ కళాశాల విద్యార్థి కొల్లు శివ కౌశిక్ ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కళాశాల ఇన్నోవేషన్ సెల్ బాధ్యులు డా॥ మురళీమోహన్, అశ్విని లతో పాటు విద్యార్థి శివకౌశిక్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఏవిపి శివప్రసాద్, సిఎస్ఈ విభాగాధిపతి డా॥ సుప్రియ మీనన్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క చొరవతో మండలంలోని 19మంది లబ్ధిదారులకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు శీలం ప్రతాప్‌రెడ్డి, అయిలూరి వెంకటేశ్వర్‌రెడ్డి, చావా రామకృష్ణ, వెజెండ్ల సాయికుమార్, అనుమోలు వెంకటకృష్ణారావు, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, పంబి సాంబశివరావు, ఎర్రుపాలెం సర్పంచ్ నండ్రు అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం



**- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తాటి**

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా టిడిపి బలపర్చిన బిఆర్ఎస్ పార్టీ 10వ వార్డు అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ వార్డు అభ్యర్థి కోటగిరి కిషోర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేని, గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని, అభివృద్ధి కేవలం బిఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. మున్సిపాల్టీ పురోభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురంలో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో సర్పంచ్ నిర్మలకుమారి ఆధ్వర్యంలో పల్లె దవఖానా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చెరుకుమల్లి కుమారిచే వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 30సంవత్సరాలు దాటిన ప్రతిఒక్కరికి బిపి, షుగర్ ముందుగా చెక్ చేయించుకోవాలని, దాని ద్వారా భవిష్యత్‌లో వచ్చే ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముళ్లగి గబ్రియేల్, ఆశా వర్కర్ సునీత, నాగమణి, బి.వరలక్ష్మి, ఎస్‌కె సునీత, హెచ్.పద్మావతి, బి.పార్వతీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అవినీతి లేని పాలన బిఆర్ఎస్‌తోనే సాధ్యం

## మాజీ ఎమ్మెల్యే చంద్రావతి





ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో సిపిఎం బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మున్సిపాల్ చైర్‌పర్సన్ అభ్యర్థిని కట్టా స్వరూపరాణి, కూటమి కౌన్సిలర్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ వైరా మాజీ శాసనసభ్యురాలు బానోతు చంద్రావతి బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి కట్టా స్వరూపరాణితో కలిసి బానోతు చంద్రావతి ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగించారు. ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి కట్టా స్వరూపరాణిని భారీ మెజారిటీతో గెలిపించాలని, అదేవిధంగా కూటమి సభ్యులను కూడా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బానోతు చంద్రావతి మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం కెసిఆర్ పాలనల్లోనే జరిగిందని, ఎన్నికలకు ముందు రూ.20కోట్లు నిధులను మున్సిపాలిటీకి కేటాయించడం జరిగింది. అభివృద్ధి కెసిఆర్ పాలనలో జరిగింది తప్ప కాంగ్రెస్ పాలనలో ఏమి జరగలేదని ఆమె అన్నారు. కేవలం మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ ధ్యేయమని, వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్‌తోనే అని ఆమె అన్నారు. కట్టా స్వరూపరాణిని కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తే వైరా మున్సిపాలిటీ అవినీతికి తావు లేకుండా స్వచ్ఛమైన పాలన కొనసాగిసాత్రని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్, సిపిఎం కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా యుగంధర్ పుట్టిన రోజు వేడుకలు





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ పుట్టిన రోజు వేడుకలను ఖమ్మం నగరంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం యుగంధర్ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అన్ని డివిజన్లలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో తుమ్మల యుగంధర్ పాల్గొని పుట్టిన రోజు కేక్‌ను కట్ చేశారు. పలు డివిజన్లలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనాథశ్రమాల్లో అనాథలకు పండ్లు పంపిణీ చేశారు. ఐఎన్‌టియుసి ఆటో యూనియన్ కార్మికులకు 50 శాతం రాయితీతో తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో నాయకులు నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్‌చౌదరి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కొత్తా సీతారాములు, సాధు రమేష్‌రెడ్డి, మిక్కిలినేని నరేంద్ర, డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. పుట్టిన రోజు సందర్భంగా తుమ్మల యుగంధర్ స్తంభాద్రి లక్ష్మి నర్సింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### చింతగుర్తిలో పుట్టిన రోజు వేడుకలు...

కాంగ్రెస్ యూత్ నాయకులు తుమ్మల యుగంధర్ పుట్టిన రోజు వేడుకలను రఘునాథపాలెం మండల పరిధిలోని చింతగుర్తి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం తుమ్మల యుగంధర్ పుట్టిన రోజు సందర్భంగా సర్పంచ్ ప్రియాంక, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పుట్టిన రోజు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ బుధవారం తెలిపారు. నామినేషన్ ప్రక్రియ పూర్తయిందని రెబల్ అభ్యర్థులంతా విరమించుకున్నారని ఆయన తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీలో ఒక వార్డు ఏకగ్రీవమైందన్నారు. ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రూ. 500 గ్యాస్ సిలెండర్, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలను వివరించాలన్నారు. ఆరోగ్యశ్రీ క్రింద రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వాటన్నింటిని ప్రజలకు వివరించి హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన కోరారు.

# ఎన్నికల వ్యయ రిజిస్టర్ తనిఖీలకు షెడ్యూల్ విడుదల

ప్రజాపక్షం/సత్తుపల్లి: పురపాలక సంఘములకు జరగనున్న రెండవ సాధారణ ఎన్నికలు 2026 సందర్భంగా పోటీ చేస్తున్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వ్యయ పరిశీలకుడు మూడు దఫాలుగా రిజిస్టర్‌లను తనిఖీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ నరసింహ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 5, 7, 9 తేదీల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సత్తుపల్లి పురపాలక సంఘ కార్యాలయంలో అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయ రిజిస్టర్‌లను స్వయంగా లేదా ఎన్నికల ఏజెంట్, అధీకృత వ్యక్తి ద్వారా సమర్పించాలని సూచించారు.ప్రతి షెడ్యూల్ చేసిన తేదీన తప్పనిసరిగా రిజిస్టర్‌లు సమర్పించాల్సి ఉండగా, అందరూ అభ్యర్థులు ఈ షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# త్రివేణి విద్యార్థులకు సన్మానం





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : సుచిర్ ఇండియా ఫౌండేషన్ నిర్వహించిన సివి రామన్ యంగ్ జీనియస్ టాలెంట్ టెస్టులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన త్రివేణి పాఠశాల విద్యార్థులను హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సన్మానించినట్లు ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. టాలెంట్ టెస్టులో పదవ తరగతి జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు కె. రిషిత, తొమ్మిదవ తరగతి జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు బి. పూజ, ఆరవ తరగతిలో జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు గౌతం సిద్దార్థ్ సాధించారని ఆయన తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఎటువంటి పోటీ పరీక్ష అయినా తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ ర్యాంకులు సాధిస్తున్నట్లు తెలిపారు. విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ పాఠశాల లక్ష్యమని డైరెక్టర్ వీరేంద్ర చౌదరి తెలిపారు. హైదరాబాద్‌లో సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఛైర్మన్ లయన్ డా।। కిరణ్, ఆంధ్రప్రదేశ్ ఎంఎల్‌ఎలు గంటా శ్రీనివాసరావు, చింతమనేని ప్రభాకర్, ప్రముఖ సినీ నటులు శ్రీకాంత్, శివాజీ రాజా ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను సన్మానించి ఆశీర్వదించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# వుంద్రు వరలక్ష్మి జోరుగా ప్రచారం



ప్రజాపక్షం/వైరా: ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ 20వ వార్డు నందు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వుంద్రు వరలక్ష్మి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి ఎన్నికల ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుంద్రు వరలక్ష్మి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నన్ను గుర్తించి 20వ వార్డు ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాపా మురళీకృష్ణ, 20వ వార్డు జిల్లా నాయకులు కాపా మురళీకృష్ణ, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ గుగులోతు లక్ష్మి బాయి, వుంద్రు శ్యామ్‌బాబు, బీక్యా, గడసందుల దర్గయ్య, షేక్ రహీం, గుండెల రవికుమార్, తేజావత్ రాము, షేక్ హుస్సేన్, గుగులోతు విజయ్, ఉపేంద్ర, షేక్ సలీం, కొర్రా వెంకటేశ్వర్లు, బానోతు కృష్ణ, బాబు, ఆర్.సాయి, గుగులోతు గోపి, భూనాద్రి నవీన్, నునావత్ కృష్ణ, గుగులోతు రవి, షాను, నంబూరి వేణు, బానోతు శ్రీను, రాము, ధనావత్ భరత్, బానోతు మురళి, తేజావత్ రవి, పువ్వాళ్ళ రాము, బానోతు మాన్సింగ్, తేజావత్ నాగరాజు, గుగులోతు నాగరాజు, మూడు ఉపేంద్ర, బానోతు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# హస్నాబాద్‌లో దళిత వార్డు సభ్యుడిపై విచక్షణారహితంగా దాడి

**-నర్సరీ మొక్కల విషయాన్ని ప్రశ్నించినందుకు దాడి**
**-ఉప సర్పంచ్ కొందరు వార్డు సభ్యులు ఏకపక్ష ధోరణి**
**-జిల్లాస్థాయి ఉన్నత అధికారులు మౌనమేలా**
**-హస్నాబాద్ పాలకవర్గంలో ఏం జరుగుతుంది...?**



ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి ఏకపక్ష ధోరణితో గందరగోళంతో పాటు పాలకవర్గంలో వివాదాలకు దారితీస్తుంది హస్నాబాద్ గ్రామంలో గత పాలకవర్గంలో నర్సరీ మొక్కల పెంపకంలో అవకతవకలు జరిగినట్లు అనుమానాలు ఉన్నట్లు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు మాగి వెంకన్న ఫీల్డ్ అసిస్టెంట్ ను నిలదీయగా అక్కడే ఉన్న ఉపసర్పంచ్ మాగి బాలకృష్ణ, వార్డు సభ్యుడు కొత్త వెంకన్న యాదవ్ ప్రశ్నించిన వార్డు సభ్యుడు మాగి వెంకన్న పై విచక్షణారహితంగా అందరి పాలక మార్గం ఎదుట దాడి చేసి కులం పేరుతో దూషించి గాయపరిచారు. అప్పటికి సర్పంచ్ కొవ్వూరి పద్మ ఆపినప్పటికీ వారు విచక్షణ రహితంగా ఒక ప్రజా ప్రతినిధుల మని మర్చి దాడి చేయడం పలు విమర్శలకు తావిస్తుంది. దీనంతటికీ కారణం ఇటీవల పత్రికలలో హస్నాబాద్ పాలకవర్గంలో పంచాయతీ కార్యదర్శి ఏకపక్ష ధోరణి ప్రవర్తనపై వార్తా కథనాలు రాయడం జీర్ణించుకోలేని ఉపసర్పంచ్ వార్డు సభ్యులు ఘర్షణలకు ఆద్యం పోశారు.సర్పంచి తో పాటు పాలకవర్గానికి అనుకూలంగా ఉండి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధికి పాడుపడాల్సిన పంచాయతీ కార్యదర్శి ఏకపక్ష నిర్ణయాలతో పాలకవర్గంలో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. గత పాలకవర్గంలో నర్సరీలో సుమారు 7వేల మొక్కలు పెంచినట్లు రికార్డులలో నమోదు చేశారు. కాని అక్కడ నర్సరీ సంరక్షణ లేకపోవడం మొక్కలు మొత్తం ఎండిపోయినట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. పత్రికలలో నర్సరీ మొక్కల పెంపకం పై వివిధ పత్రికల్లో వార్త కథనాలు రావడంతో రాత్రికి రాత్రే పక్క గ్రామాల నర్సరీ నుండి మొక్కలను తరలించారు. సుమారు నర్సరీలో మొక్కల పెంపకానికి 8 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు రికార్డులలో నమోదు చేశారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన వార్డు సభ్యుడు మాగి వెంకన్న పై దాడి చేయడం కులంతో దూషించడం దళిత కుల సభ్యుడినీ అవమానించటమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. హస్నాబాద్ గ్రామపంచాయతీ పై గత మూడు రోజులుగా వివిధ పత్రికలలో వార్తలు వస్తున్న జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ డిపిఓ స్పందించి హస్నాబాద్ గ్రామంలో జరుగుతున్న పరిణామాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : కట్ల సంతోష్



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్తోనే అని 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కట్ల సంతోష్ అన్నారు. బుధవారం వార్డులో సంతోష్ ఆ పార్టీ నాయకులతో కలిసి జోరుగా ప్రచారాన్ని కొనసాగించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇందిరమ్మ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం ధ్యేయమని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టారని, గడపగడపకు సంక్షేమం అందుతుందని ఆయన అన్నారు. 9వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందు ఉంచేందుకు కృషి చేస్తానని, మీ ఇంటి బిడ్డలా ఆదరించి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ద్విముఖ పోటీలో సిపిఐదే ఘన విజయం





- ఎర్రజెండాతోనే సమస్యలకు పరిష్కారం
- సిపిఐ అభ్యర్థులకు ఘన విజయాన్ని అందించండి
- అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కార్పోరేషన్‌లో పునరావృతం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** కొత్తగూడెం కార్పోరేషన్లో జరగనున్న ద్విముఖ పోటీలో సిపిఐదే ఘన విజయమని, ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా కొత్తగూడెం కార్పోరేషన్‌ను సిపిఐకి అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని 57వ డివిజన్ అభ్యర్థి సహేరా మహ్మద్, 11వ డివిజన్ అభ్యర్థి పడాల ఆకాంక్ష, 12వ డివిజన్ అభ్యర్థి మంద నాగలక్ష్మి లను గెలిపించాలని కోరుతూ బుధవారం డివిజన్ల పరిధిలో ఇంటింటి ప్రచారం చేసి బస్తీ సమావేశాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ న్యాయమైన డివిజన్ల సంఖ్యతో కలిసి పోటీకి సిపిఐ సిద్ధపడినప్పటికీ పొత్తుకు సుముఖత వ్యక్తం చేయకపోవడం సరైంది కాదన్నారు. ప్రజా సమస్యలపై స్పందించేది, వారి పరిష్కారానికి కృషి చేసేది సిపిఐ మాత్రమే అని, ఎర్ర జెండాను ఇక్కడి ప్రజలు అనాదిగా ఆదరిస్తున్నారని చెపా్రు. నిత్యం ప్ర జల మధ్య ఉంటూ పోరాటాలు చేసే ఎర్రజెండా అభ్యర్థులను కౌన్సిల్‌కు పంపాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ప్రలోబాలకు లొంగకుండా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి సిపిఐని ఆదరించాలని కోరారు. కంకికొడవి గుర్తుకు ఓటు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా గెలుపును సులభతరం చేసుకోవాలని సిపిఐ అభ్యర్థులు, నాయకులకు సూచించారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఎండి యూసుఫ్, కిలారు ప్రసాద్, పడాల భవాని, నర్సింహారావు, మల్లేష్, రెడ్డి పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టిసారించాలి : కలెక్టర్





**ప్రజాపక్షం/చంద్రుగొండ:** వ్యవసాయ పంటల సాగులో రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైతులకు సూచించారు. బుధవారం గానుగపాడు గ్రామంలో బయోచార్ తయారీ, వినియోగంపై రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కట్టెను కాల్చి బొగ్గగా తయారు చేసి పశువుల మూత్రంలో కలిపిన పేడతో పంటలకు ఎరువుగా వేయాలన్నారు. పెట్టుబడులు తగ్గించి పంటల్లో అధిక దిగుబడులు సాధించే దిశలో రైతులు దృష్టి పెట్టాలన్నారు. ఎకరం భూమిలో మూడు పంటలు వేయడం ద్వారా ఖర్చు తగ్గి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతులకు ఉన్న భూమిలో అడుగు లోతు, వెడల్పులో గుంత తవ్వి సాగు చేసిన పంట కట్టె కాల్చి ఎరువు తయారు చేయాలని సూచించారు. మునగ సాగు, కౌజు పిట్టల పెంపకంతో అధిక లాభాలు గడించవచ్చని అవగాహన కల్పించారు. బయోచార్ విధానం జిల్లాలో చంద్రుగొండ ఆదర్శంగా ఉండాలన్నారు. మిర్చి పంట సాగులో విత్తన ఎంపికపై దిగుబడులు ఆధార పడ్తాయన్నారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డిఓ పిడి విద్యాచందన, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, అగ్రికల్చర్ ఆఫీసర్ విజయ్, 14 గ్రామ పంచాయితీల సర్పంచులు, సెక్రటరీలు, ఈజీఎస్, సెర్ఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులను సృజనాత్మకంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్




**ప్రజాపక్షం/కొత్తగూడెం :** తరగతి గది నుండి బయటి ప్రపంచాన్ని చూసేలా విద్యార్థులను సృజనాత్మకంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులకు మూడ్రోజల పాటు నిర్వహించనున్న ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ బూట్ క్యాంప్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తరగతి గదిలోని పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా బయటి ప్రపచంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలు అలోచించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడం ద్వారా తమ ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావాలంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహం కీలకమని ఆయన తెలిపారు. ఈ శిక్షణ తరగతి ద్వారా ఉపాధ్యాయులు పొందిన అనుభవాన్ని, జ్ఞానాన్ని విద్యార్థులకు అందించి తోడ్పాటు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో విభం వ్యాస్,వాద్వానీ ఫౌండేషన్ శ్యామ్, డా.హెచ్ శ్రీనివాసరావు, వరప్రసాద్, భరత్ కృష్ణ, రవికుమార్ నాగరాజశేఖర్, ఖమ్మం, సూర్యపేట, మహబూబాబాద్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటిస్తూ, మంచిగా పని చేయాలి



**ప్రజాపక్షం/మణుగూరు:** సమయ పాలన పాటిస్తూ మంచి ప్రవర్తన కలిగి అందరి మన్ననలు పొందాలని అప్పుడే మనం చేసే పని సార్ధకమవుతుందని దీనికోసం కలిసి మెలిసి అన్నదమ్ముల ఐక్యంగా ముందుకు సాగాలని ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు లు పిలుపునిచ్చారు బుధవారం సిపిఐ కార్యాలయంలో బోసేట్టి సంపత్ అధ్యక్షతన వైన్ షాప్ కార్మికుల అసోసియేషన్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా వీరు హాజరై మాట్లాడుతూ కార్మికులు సమయపాలన పాటించాలని షాప్ కు టైం ప్రకారం రావాలని,షాప్ యజమానులకు ముందు హాజరు కావాలని,అందుబాటులో ఉండాలని, మంచి ప్రవర్తన కలిగి పనిచేయాలని, గుర్తింపు తెచ్చుకోవాలని, ఐకమత్యంగా పనిచేస్తూ మంచి మన్ననలను పొందాలని , కార్మికులు పనిచేస్తూనే తమ సంఘం కోసం కొంత సంక్షేమం కోసం నీది ఏర్పాటు చేసుకోవాలని, అవి కూడా తమ అవసరాల కోసం ( మీ సంఘం కోసం) ఉపయోగించుకోవాలని , కార్మికులు పని విధానాల్లో ముందుండాలని, వెనుక అడుగు వేయవద్దని వారు సూచించారు. పనిలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదన్నారు. కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం ఏఐటీయూసీ, సిపిఐ నిరంతరం మీకు అండగా నిలుస్తుందని, మీరు కూడా పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు అదెర్ల రాములు వైన్ షాప్ అసోసియేషన్ కార్మికులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలే సామాజిక న్యాయానికి మార్గదర్శకాలు

- అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** మహనీయుల ప్రతిపాదించిన ఆశయాలు, సిద్ధాంతాలే సమాజిక న్యాయం సాధించేందుకు మార్గదర్శకాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు అన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యంగా నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటాలకు జిల్లా అదనపు ఆయన పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా,ఉపాధి, సామాజిక, రాజకీయ రంగాల్లో సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో కీలకం అన్నారు. కులసర్వే నిర్వహణతో పాటు షెడ్యూల్ట్ కులాల ఉప వర్గీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సమాజంలోని వెనుకబడిన వర్గాల చివరి వ్యక్తికీ తగిన వనరులు ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం కల్పించేందుకు దోహదపడాతని చెప్పారు. సామాజిక నాయ్యం సాధించాలంటే మహనీయులు చూపిన మార్గాన్ని ప్రతీ ఒక్కరూ ఆచరణలోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం సిబ్బంతితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమాధికారి విజయలక్ష్మి , కలెక్టరేట్ పరిపాలనాధికారి అనంత రామకృష్ణతో పాటు పలువురు అధికారులు, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వైకల్యాల గుర్తింపు శరవేగంగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులలో ఉన్న వైకల్యాల గుర్తింపు ప్రక్రియ ను శరవేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు సూచించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం స్పెషల్ ఎడ్యుకేటర్స్ తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ పాఠశాల లో విద్యార్థులను తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వారిలో ఉన్న లోపంను గుర్తించి ఆన్ లైన్ చేయాలని సూచించారు. మొత్తం 21 మంది రకాల వైకల్యాలు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థి లోపం ను గుర్తించిన తరువాత ప్రభుత్వం వారికి అవసరమైన యంత్రాలు, పరికరాలు, నిధులు మంజూరు కానున్నట్లు తెలిపారు. జాతీయ విద్యా పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే సర్వే ను ఉపాధ్యాయులు భారత గా తీసుకోవాలని సూచించారు. తొలుత ఆయా పాఠశాలఉపాధ్యాయులు విద్యార్థుల లోపాలను గుర్తించాలని... ఆ తరువాత స్పెషల్ ఎడ్యుకేటర్స్ రెండో విడత లో సర్వే చేసి నిర్ధారిస్తారని పేర్కొన్నారు. మండలంను రాజేశ్వరపురం, చెరువుమాధారం, నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నేలకొండపల్లి బాలికల ఉన్నత పాఠశాల లను నాలుగు క్లస్టర్స్ గా విభజించినట్లు తెలిపారు. మండలం లోని ప్రాథమిక పాఠశాల లు40, ప్రాథమికొన్నత పాఠశాలలు5, ఉన్నత పాఠశాలలు 13 లో సర్వే ను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు. సర్వే గుర్తింపు లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు, కృష్ణారావు, నరేష్, సాంబశివరావు లు ఉన్నారు.

# రెండో డివిజన్‌లో విస్తృత ప్రచారం

- కంకీ కొడవలి గుర్తుపై ఓటేసి గెలిపించాలి
- కూనంనేని నాయకత్వాన్ని బలపరుద్దాం



**ప్రాజపక్షం/పాల్వంచ :** కొత్తగూడెం కార్పోరేషన్ పాల్వంచ డివిజన్‌లో కార్పోరేటర్‌లుగా పోటీ చేస్తున్న సిపిఐ, తెలుగుదేశం బలపరిచిన అభ్యర్థులను గెలిపించి పాల్వంచ సమగ్రాభివృద్ధికి సహాయ సహకారాలను జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు అన్నారు. కొత్తగూడెం కార్పరేషన్ పరిధి పాల్వంచ రెండవ డివిజన్‌లో సిపిఐ, తెలుగుదేశం పార్టీలు బలపరిచిన పగిడిపల్లి ఆదిలక్ష్మి గెలుపుకోసం విస్తృత ప్రచారం చేశారు. ప్రజలు, కార్యకర్తలు వెంటరాగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఓట్లను అభ్యర్థించారు. ప్రజల నుండి విశేష స్పంధన వచ్చింది. ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఈ సంధర్భంగా జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పాల్వంచకు ఎన్నికలు లేకపోవటంతో అభివృద్దిలో జాప్యం జరుగుతున్నదని దీనికి పరిష్కారం ఎన్నికలు ఒక్కటే మార్గమని పాల్వంచను అన్ని రాంగాలలో అభివృద్ధి చేసేందుకు ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావుదే అన్నారు.అభివృద్ధి ప్రధాత, నిత్యశ్రామికులు, పాల్వంచకు ఎన్నికలు తీసుకొచ్చిన ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రజలు పగిడిపల్లి ఆదిలక్ష్మి కంకీ కొడవలి గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజారీటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఇరుకు రామారావు, పగిడపల్లి సంజీవరావు, నాయకులు పాల్గొన్నారు.